బల్దియాలో గ్రామాల విలీనానికి గెజిట్ విడుదల

- కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు ఆరు గ్రామాల విలీనం
- 66కు పెరుగనున్న డివిజన్ల సంఖ్య

కార్పొరేషన్, జనవరి 17: కరీంనగర్ నగరపాలక సంస్థలో ఆరు గ్రామాలు, కొత్తపల్లి మున్సిపాలిటీని విలీనం చేస్తూ గెజిట్ విడుదలయింది. దీంతో నగరపాలక సంస్థలో వీటి విలీనం చేసేందుకు మార్గం సుగమమైంది. నగరపాలక సంస్థలో కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు గోపాల్‌పూర్, దుర్శేడ్, బొమ్మకల్, చింతకుంట, మల్కాపూర్, లక్ష్మీపూర్ గ్రామాలు విలీనం కానున్నాయి. ప్రస్తుతం నగరపాలక సంస్థలో 60 డివిజన్లు ఉండగా, వీటి సంఖ్య 66కు పెరుగనున్నది. వచ్చే మున్సిపల్ ఎన్నికలు 66 డివిజన్లకు జరుగనున్నాయి. ఈ గ్రామాల విలీనంతో నగరపాలక సంస్థ విస్తీర్ణం మరింతగా పెరుగనున్నది. గత మున్సిపల్ ఎన్నికలకు ముందు తొమ్మిది గ్రామాలు విలీనం కాగా, ప్రస్తుతం ఒక మున్సిపాలిటీతో పాటు ఆరు గ్రామాలు విలీనమవుతున్నాయి. దీంతో సుమారు 120 చదరపు కిలోమీటర్ల మేరకు నగర విస్తీర్ణం పెరుగనున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. వీటితో పాటు జనాభా సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. గత అసెంబ్లీ సమావేశాల్లో ఈ విలీనానికి సంబంధించి ప్రభుత్వం బిల్లు ఆమోదించగా, ఈనెల 4న గెజిట్ విడుదలైంది. కాగా, ఈ గ్రామాల విలీనానికి సంబంధించి ఇతర కార్యక్రమాలను పూర్తి చేయడానికి సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 27 వరకు మున్సిపాలిటీల పాలకవర్గాల పదవీ కాలం ఉండగా, అది ముగిసిన వెంటనే విలీనానికి సంబంధించి అన్ని కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

నగర అభివృద్ధి ఘనత మా పాలకవర్గానిదే: మేయర్ సునీల్‌రావు


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్

కార్పొరేషన్, జనవరి 17: నగర వ్యాప్తంగా ఐదేళ్లలో రూ.200 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులతో ప్రజలకు మౌలిక వసతులు కల్పించి, అభివృద్ధి చేసిన ఘనత తమ పాలకవర్గానికే దక్కుతుందని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. శుక్రవారం 34వ డివిజన్‌లో రూ.74 లక్షలతో చేపట్టే సీసీ రోడ్లు, డ్రైనేజీ పైపులైన్ అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో ఇరుకుగా ఉన్న కాలనీల్లో డ్రైనేజీ పైపులైన్, సీసీ రోడ్లు వేసి రోడ్లను విస్తరించడంతో పాటు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ షభీరా అంజూమ్ బర్కత్ అలీ, ఇఫ్రా తహరీన్ అఫీనా, డీఈ అయూబ్‌ఖాన్, ఏఈ గట్టు స్వామి, నాయకులు ఉయ్యాల శ్రీనివాస్, ఖరీం, హామీద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుజూరాబాద్ టౌన్, జనవరి 17: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దమ్మున్న నాయకుడని, ఆయన సంధించే ప్రశ్నలకు సమాధానాలు లేక కాంగ్రెస్ నాయకులు వికృత చేష్టలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫ్లెక్సీని ఊరేగించి దహనం చేయడాన్ని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. అదే ప్రాంతం అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం గౌరవప్రదమైన హోదాలో ఉన్న శాసన సభ్యుడిని అగౌరపరిచేలా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అర్షద్, భరత్ రెడ్డి, రాకేశ్, అఖిల్, ఇర్ఫాన్, రాము, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

విపత్తును ఎదుర్కోవడంలో వలంటీర్లు ముందుండాలి

- ఆపద మిత్ర శిక్షణ ముగింపులో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

వలంటీర్‌కు హెల్మెట్ పంపిణీ చేస్తున్న కలెక్టర్

రాంనగర్ జనవరి 17: ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏర్పడే విపత్తుల నుంచి ప్రజలను రక్షించడంలో ఆపద మిత్ర వలంటీర్లు ముందుండాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తూ, ఆపదమిత్ర వలంటీర్లుగా సేవలందించేందుకు ముందుకు వచ్చిన వారికి 12 రోజులపాటు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించగా, కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో, పట్టణాల్లో పనిచేసే ప్రభుత్వ రంగ ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వలంటీర్లకు ఆపద మిత్ర శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు, పాము, కుక్క కాటు, అగ్నిప్రమాదం, సీపీఆర్, షాట్ సర్క్యూట్, వరదలు, రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న ఆపదమిత్ర వలంటీర్లకు కలెక్టర్ హెల్మెట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎస్.ఎఫ్.ఓ రాజ్ కుమార్, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.

అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తప్పవు

హుజూరాబాద్ రూరల్, జనవరి 17: నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని సింగాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. మొక్కలు నాటారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, ఆర్డీవో రమేశ్ బాబు, డీఎంహెచ్‌వో వెంకటరమణ, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత ఉన్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయండి

ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా పథకాలకు లబ్ధి దారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని సింగాపూర్ గ్రామంలో జరుగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే, మున్సిపాలిటీ పరిధిలోని బోర్నపల్లి శివారులో చేపట్టిన రైతు భరోసా సర్వేను కలెక్టర్ పరిశీలించారు. కేవలం సాగు చేస్తున్న భూములనే రైతు భరోసా కింద నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు.

ఆరోగ్య మహిళపై విస్తృత ప్రచారం చేయాలి

విద్యానగర్, జనవరి 17: ఆరోగ్య మహిళ కార్యక్రమంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి నూరు శాతం మంది మహిళలకు వైద్య పరీక్షలు పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్యను పెంచాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు: రాష్ట్ర మంత్రి పొన్నం

చిగురుమామిడి/సైదాపూర్, జనవరి 17: రాష్ట్రంలో అర్హులందరికీ రేషన్ కార్డులు ఈనెల 26 నుంచి అందజేస్తామని, గ్రామాల్లో రేషన్ కార్డుల సర్వే ప్రక్రియ కొనసాగుతున్నదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. చిగురుమామిడి మండలం ఇందుర్తి, సైదాపూర్ మండలం దుద్దనపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు రానట్లయితే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే, పాత రేషన్ కార్డులను తొలగించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. కుల సర్వే, దరఖాస్తుల సమాచారం ఆధారంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకూ ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందని పేర్కొన్నారు. భూమిలేని రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నారు. ఇందుర్తి మండల ఏర్పాటు తమ పరిశీలనలో ఉందని, రాష్ట్రంలో కొత్త మండలాలు ఏర్పడినప్పుడు అది కూడా పూర్తవుతుందని తెలిపారు.

మధ్యవర్తిత్వానికి న్యాయవాదుల నియామకం

కోర్టుచౌరస్తా, జనవరి 17: రాజీమార్గంలో కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసుల సత్వర పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహించేలా న్యాయవాదులు తుమ్మనపెల్లి లక్ష్మణ్ రావు, శ్రీరాముల కిషన్, పెరుక రంగయ్యను నియమించారు. ఈ మేరకు ముగ్గురు న్యాయవాదులు మీడియేషన్‌లో శిక్షణ పొందారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీ ప్రతిమను న్యాయవాదులు కలిసి శిక్షణ వివరాలను వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో తెలంగాణ హైకోర్టు మీడియేషన్ ఆర్బిట్రేషన్ కేంద్రం ద్వారా హైదరాబాద్‌లో ఐదు రోజుల శిక్షణ తీసుకుని ఆమేరకు ధ్రువీకరణ పత్రం అందుకున్నట్టు వివరించారు. కుటుంబ తగాదాలు, వివాదాలకు సంబంధించిన కేసులు రాజీమార్గంలో త్వరగా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని ప్రధాన న్యాయమూర్తి సూచించారని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు భరోసా: ఎమ్మెల్యే సత్యం

గంగాధర, జనవరి 17: అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేటు హాస్పిటల్స్‌లో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం భరోసా కల్పిస్తున్నదని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 90 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఆర్థిక సాయం మంజూరు కాగా, శుక్రవారం మధురానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సత్యం చెక్కులను పంపిణీ చేశారు. అంతకు ముందు ఆచంపల్లి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను, హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జాగిరపు రజితాశ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, నాయకులు వేముల అంజి, రామిడి రాజిరెడ్డి, కర్ర విద్యాసాగర్‌రెడ్డి, సత్తు కనకయ్య, ఆముల రోహిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా మహ్మద్ రషీద్

హుజూరాబాద్ టౌన్, జనవరి 17: హుజూరాబాద్ సెరికల్చర్ అధికారిగా పనిచేస్తున్న మహ్మద్ రషీద్ శుక్రవారం సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. జూలై 2024 నుంచి జిల్లాలో పట్టు సాగు చేస్తున్న రైతులకు సలహాలు సూచనలు అందిస్తూ పట్టు పరిశ్రమ అభివృద్ధికి కృషి చేశారు. చిన్న పాపయ్యపల్లి, రంగాపూర్ గ్రామాలకు ప్రత్యేకాధికారిగా పనిచేశారు. కాగా, రషీద్‌కు పదోన్నతి రావడంపై పలువురు సెరికల్చర్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రపంచ చెస్ చాంపియన్‌ను కలిసిన అనూప్‌కుమార్

కొత్తపల్లి, జనవరి 17 : ప్రపంచ చెస్ చాంపియన్ దొమ్మరాజు గుకేష్‌ను కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకంటి అనూప్‌కుమార్ ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. గుకేష్ కుమార్‌తో పాటు భారత మహిళల నంబర్ వన్ క్రీడాకారిణి కోనేరు హంపిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మీ స్ఫూర్తితో జిల్లాకు చెందిన చెస్ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణిస్తున్నారని వారికి వివరించారు.

బీఆర్ఎస్ నాయకులకు పరామర్శ

దత్తోజిపేటలో బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు తదితరులు

రామడుగు, జనవరి17 : రామడుగు మండలం దత్తోజిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ముదుగంటి గోపాల్‌రెడ్డి సోదరుడు రాజిరెడ్డి కొన్ని రోజుల క్రితం మృతిచెందగా, గోపాల్‌రెడ్డితోపాటు ఇతర కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గంట్ల వెంకటరెడ్డి, తదితర బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. అనంతరం రామడుగు సింగిల్‌విండో వైస్ చైర్మన్ గంట్ల రవీందర్‌రెడ్డి కుమారుడు శశిధర్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం ఇంటికి చేరుకోగా, బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

అభివృద్ధి చేయమంటే దాడులు చేస్తారా?

గంగాధర, జనవరి 17: రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తారని ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధిని పక్కన పెట్టి ప్రతిపక్ష నాయకులపై దాడులకు దిగడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు దుయ్యబట్టారు. మండలంలోని బూరుగుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటిపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు శుక్రవారం రవిశంకర్‌ను పరామర్శించారు. కర్మ ఎవరినీ వదిలిపెట్టదని, దాడులు చేసిన వారికి తిరిగి అదే లభిస్తుందన్నారు. నాయకులు కంకణాల విజేందర్‌రెడ్డి, ఆకుల మధుసూదన్, దూలం శంకర్‌గౌడ్, ఎండీ నజీర్, రామిడి సురేందర్, వడ్లూరి ఆదిమల్లు, దోమకొండ మల్లయ్య, లింగాల దుర్గయ్య, లింగాల లింగయ్య, సముద్రాల అజయ్, మామిడిపెల్లి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

'దాడులు చేస్తే చూస్తూ ఊరుకోం'

గంగాధర, జనవరి 17: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు, నాయకులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ విభాగం నాయకులు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని మధురానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటిపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడానికి తీవ్రంగా ఖండించారు. మళ్లీ దాడులు పునరావృతమైతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇక్కడ నాయకులు దోమకొండ మల్లయ్య, లింగాల దుర్గయ్య, న్యాతరి శివశంకర్, లింగాల లింగయ్య, సముద్రాల అజయ్, మామిడిపెల్లి అఖిల్, గంగాధర రఘు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కార్పొరేషన్, జనవరి 17: చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ ఇంటిపై దాడి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దాడులు మళ్లీ పునరావృతం అయితే తిరిగి ఎదురుదాడులు తప్పవని హెచ్చరించారు.

బీఆర్ఎస్ నాయకుడిపై దాడి: పరామర్శించిన నాయకులు

రామడుగు, జనవరి17 : మండలంలోని దత్తోజిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ చెన్నూరి శ్రీకాంత్‌రెడ్డిపై గురువారం రాత్రి కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు యువకులు దాడి చేసినట్టు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం రాత్రి శ్రీకాంత్‌రెడ్డి తన సోదరుడితో కలిసి భోజనం చేస్తున్నవేళ రెండు వాహనాల్లో వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు ఇద్దరిపై దాడి చేసినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు వీర్ల వెంకటేశ్వరరావు, పార్టీ మండలాధ్యక్షుడు గంట్ల జితేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డిని పరామర్శించారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ఎంత పెద్ద సమస్య అయినా చర్చల ద్వారా పరిష్కారమవుతుందని, భౌతిక దాడులకు పాల్పడడం సరికాదన్నారు. దీనిపై ఎస్సై శేఖర్‌ను వివరణ కోరగా, ఇరువర్గాలను అదుపులోకి తీసుకొని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతివ్వండి: రవీందర్‌సింగ్

కలెక్టరేట్/ కరీంనగర్ రూరల్, జనవరి 17 : త్వరలో జరుగబోయే కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలంటూ, ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్‌సింగ్ ఎంఐఎం నాయకులను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నగరంలోని ఆపార్టీ కార్యాలయం దారుసలాంలో ఆపార్టీ నేత సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, నాలుగు జిల్లాల్లో, అర్బన్ ప్రాంతాల్లో కూడా ఎంఐఎం పార్టీ ప్రాబల్యమున్న దృష్ట్యా మైనార్టీ గ్రాడ్యుయేట్లు తనకు అండగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మైనార్టీ వర్గం నుంచి బలమైన అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న నేపథ్యంలో తనకు ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో ఎంఐఎం జాయింట్ సెక్రటరీ హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, సుల్తానాబాద్ కౌన్సిలర్ గొట్టం మహేశ్, కోమటిరెడ్డి తేజ్‌దీప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అంకిత భావంతో పని చేసి దవాఖానకు పేరు తీసుకురావాలి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి

విద్యానగర్, జనవరి 17: వైద్యులు, సిబ్బంది అంకిత భావంతో పని చేసి దవాఖానకు, ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ గుండా వీరారెడ్డి అన్నారు. శుక్రవారం తన చాంబర్‌లో తెలంగాణ ప్రజా ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య విద్య, వైద్య విధాన పరిషత్‌శాఖ తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజకళ, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యప్రభ, జనరల్ సెక్రటరీ కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రమోద్‌కుమార్, శశికళ, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, మంద ఉదయ్‌కిరణ్, ట్రెసిన్ అస్రఫ్, వైస్ ప్రెసిడెంట్ శైలజ, శివతేజ, క్రాంతికుమార్, దిలీప్, రాహుల్, ఫనింద్రకుమార్, సాయికృష్ణ, సుజాత, నవ్య, సునీత, అరవింద్, ఎప్సిబా తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్, జనవరి 17: జిల్లాలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 5,6,7,8 తరగతులతో పాటు ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీస్ సంక్షేమాధికారి పి.పవన్‌కుమార్ తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి జరుగుతున్న ఈప్రవేశాల్లో భాగంగా ఇంటర్‌మీడియెట్ మొదటి ఏడాదిలో ఎంపీసీ, బీపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులు, ఒకేషనల్ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్ల కోసం ఆసక్తి, అర్హత ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా ఫిబ్రవరి 28లోగా దరఖాస్తు చేసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. tgmrelstelangaln.cgg.gov.in వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు అప్‌లోడ్ చేయాలని సూచించారు.

డీ-4 కెనాల్‌కు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి

తిమ్మాపూర్ రూరల్, జనవరి17: మన్నెంపల్లి మీదుగా వెళ్తున్న డీ-4 కెనాల్‌కు శాశ్వత మరమ్మతులు చేసి, సిమెంట్ లైనింగ్ పూర్తయ్యాకే నీటిని విడుదల చేయాలని గ్రామ మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ ఇరిగేషన్ అధికారులను కోరారు. ప్రస్తుతం అధికారులు కెనాల్‌కు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి, నీటిని విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్న విషయం గ్రామస్తుల దృష్టికి రావడంతో మాజీ ఉపసర్పంచ్ స్పందించారు. కాలువకు నీటిని విడుదల చేస్తే మరోసారి గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి విడుదలను తాత్కాలికంగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

జపాన్ మాస్టర్స్ ట్రైనింగ్‌కు మండలవాసి ఎంపిక

వీణవంక, జనవరి 17: నేటి నుంచి హైదరాబాద్‌లో జరిగే జపాన్ మాస్టర్స్ ట్రైనింగ్ క్యాంప్‌నకు మండలానికి చెందిన అంబాల హరీశ్ ఎంపికయ్యాడు. మండలంలోని శ్రీరాములపేట గ్రామానికి చెందిన కరాటే మాస్టర్ అంబాల హరీశ్, కొద్ది రోజులుగా మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులకు, యువకులకు కరాటేలో శిక్షణ ఇస్తున్నాడు. ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరుగనున్న ట్రైనింగ్ క్యాంపునకు అంతర్జాతీయ స్థాయికి చెందిన ఐదుగురు జపాన్ మాస్టర్స్ రావాలని సీనియర్ కరాటే మాస్టర్ ఎండీ మహమూద్ ఆహ్వానించినట్లు హరీశ్ పేర్కొన్నాడు. ఒలింపిక్‌లో ప్రతిభ చూపేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని, తనను ఎంపిక చేసిన వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపాడు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

VEHICLE FOR SALE
★Maruthi Caiz Diesel, Model: 2016, Veh No: TS08 ET3151, Contact: INDUSIND Bank. Cell: 8790545692.
NTK-0000

PLOT FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రేపు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

తిమ్మాపూర్, జనవరి 17: బీఆర్ఎస్ పార్టీ తిమ్మాపూర్ మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనం, విస్తృతస్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపల్లిలోని ఫంక్షన్ హాల్‌లో జరుగనున్న ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పె